# శ్రీ రామానుజుల సేవింతము.

రచన: ఆసూరి మరింగంటి యుగంధరాచార్యులు
సంగీతం: రాజశేఖర్ సూరిభొట్ల
రాగం: దేశి; తాళం: ఆది తిశ్ర

జై శ్రీమన్నారాయణ (4)
శ్రీ రామానుజుల సేవింతమూ (2)
శ్రీ రామ రక్షగా జీవింతమూ
శ్రీ రామానుజుల సేవింతమూ
శ్రీ రామ రక్షగా జీవింతమూ
అతని సందేశమే ఆత్మసంజీవని
అది తెలిసి మది తలచి ఉజ్జీవింతమూ
శ్రీ రామానుజుల సేవింతము (2)

పుట్టి భూదేవికి పుణ్యాలపంట కట్టగా }- 2
సేతువులు పరమపదమునకంటు
రామానుజార్య శ్రీ చరణములజంట }- 2
సంబంధమే దారి తోడునీడగునంట

శ్రీ రామానుజుల సేవింతమూ
శ్రీ రామ రక్షగా జీవింతమూ
అతని సందేశమే ఆత్మసంజీవని
అది తెలిసి మది తలచి ఉజ్జీవింతమూ
శ్రీ రామానుజుల సేవింతము (2)
శ్రీమతే రామానుజాయ నమః (4)

త్రిదండ కాషాయములు దివ్యోర్ధ్వపుండ్రములు }- 2
శ్రీమంతమగు శిఖయు విమల ఏక సూత్రమూ
దయకు నిలయములు ఆ అరవిందనేత్రములు }- 2
సకల శుభముల నిలయమగు పాదపద్మముల

శ్రీ రామానుజుల సేవింతము (2)
శ్రీమతే రామానుజాయ నమః (4)

జై శ్రీమన్నారాయణ (4)
శ్రీ రామానుజుల సేవింతమూ (2)
శ్రీ రామ రక్షగా జీవింతమూ
శ్రీ రామానుజుల సేవింతమూ
శ్రీ రామ రక్షగా జీవింతమూ
అతని సందేశమే ఆత్మసంజీవని
అది తెలిసి మది తలచి ఉజ్జీవింతమూ
శ్రీ రామానుజుల సేవింతము (2)
శ్రీమతే రామానుజాయ నమః (4)

ఉన్న తత్వములవి మూడనీ ప్రకృతి
జీవుల కంటె పరమాత్మ వేరనీ } -2
అతని సేవించుటే మనకు పరమార్థమని
శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంతములు తెలుపు } -2

జై శ్రీమన్నారాయణ (4)
శ్రీ రామానుజుల సేవింతమూ (2)
శ్రీ రామ రక్షగా జీవింతమూ
శ్రీ రామానుజుల సేవింతమూ
శ్రీ రామ రక్షగా జీవింతమూ
అతని సందేశమే ఆత్మసంజీవని
అది తెలిసి మది తలచి ఉజ్జీవింతమూ
శ్రీ రామానుజుల సేవింతము (2)
శ్రీమతే రామానుజాయ నమః (2)